క్లుప్తంగా

నాగారమ్మ జాతర ప్రారంభం



నాగారమ్మ ఆలయం వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

నరసాపురం: పట్టణంలోని చినమామిడిపల్లిలో ఉన్న శ్రీ నాగారమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారిని ఊరేగింపు మధ్య పూరి పాకలో ప్రతిష్ఠించారు. గ్రామోత్సవం నిర్వహించి అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. ఈ నెల 17న అమ్మవారి జాతర సంబరం, 18తో ఉత్సవాలు ముగుస్తాయి. 27న అన్నసమారాధన ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, బళ్ల తాతాజీ, పాలూరి ప్రసాద గునిశెట్టి సత్యనారాయణ, నిప్పులేటి శ్రీను, అడబాల ఉమ, కలిగినీడి భద్రం తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



ముత్యాలమ్మను దర్శించుకుంటున్న భక్తులు

మొగల్తూరు: మండలంలోని ముత్యాలపల్లిలో ఉన్న బండి ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో అమ్మవారి ఆలయం కిటకిటలాడింది. భక్తులు రాకతో అమ్మవారి ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ డి.రామకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా లక్ష తులసి పూజ



జనార్దనస్వామికి లక్ష తులసి పూజ చేస్తున్న అర్చకస్వాములు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఉన్న క్షేత్రపాలకుడు శ్రీ జనార్దనస్వామికి ఆదివారం లక్ష తులసి పూజ చేశారు. స్వామివారి లక్ష తులసి పూజ నిమిత్తం ప్రతీ సంవత్సరం కొందరు భక్తులు ప్రత్యేకించి ధనుర్మాసంలో పూజలు చేయించుకుంటారని ఆలయ అర్చకులు పూర్ణయ్య తెలిపారు. ఆలయ అభిషేక పండిట్ భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఇంటింటా అయోధ్య అక్షింతల పంపిణీ



అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

పాలకొల్లు సెంట్రల్: అయోధ్య శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆదేశాలతో అయోధ్య అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేస్తున్నట్లు వెలమగూడెం ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు కొ్రగింజల రవిశంకర్ అన్నారు. ఆదివారం స్థానిక వెలమగూడెం ప్రాంతంలో ఆంజనేయస్వామి ఆలయం నుంచి శ్రీరాముని అక్షింతలను ఇంటింటికీ వెళ్లి భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరాముని అక్షింతలను చిన్న చిన్న పొట్లాలుగా ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి స్వామివారి అక్షింతలు, ఆలయ నమూనా ఫొటో, రామ మందిరం వివరాలతో ఉన్న కరపత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపరిరక్షణా సమితి సభ్యులు శీరం ఆనందకృష్ణ, జక్కంపూడి కుమార్, దాసిరెడ్డి శ్రీను, కొరగింజల వరలక్ష్మి, ఆదూరి శారద, ఇంటి క్రాంతి, కపిరి కుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన

నరసాపురం: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తామని సబ్ కలెక్టర్ కార్యాలయ వర్గాలు ఆదివారం విలేకరులకు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులను నరసాపురం ఆర్డీఓ ఎంఏ అంబరీష్ స్వీకరిస్తారని వివరించారు. డివిజన్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు తమ దరఖాస్తులు అందించాలని కోరారు.

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



ముత్యాలపల్లిలో పైప్‌లైన్ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరిందించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో రూ.43 లక్షలతో చేపట్టనున్న పైప్‌లైన్ పనులకు ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.65 కోట్లతో 45 గ్రామాలకు పైప్ లైన్ పనులు చేపట్టామన్నారు. ఈ గ్రామంలో ముత్యాలపల్లి, చింతరేవు, వారతిప్ప ప్రాంతాలను కలుపుతూ 600 కుళాయి కనెక్షన్లు అందిస్తామన్నారు. ఇప్పటికే ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణం పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మైక్రో ఫిల్టర్ ద్వారా తాగు నీటిని శుద్ధి చేసి స్వచ్ఛమైన తాగు నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అపరభగీరథుడిలా ప్రతి కుటుంబానికీ శుద్ధి చేసిన నీటిని అందించేందుకు వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారన్నారు. ముత్యాలపల్లి గ్రామంలో తాగు నీటి అవసరాలే కాకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ గ్రామంలో ఇప్పటికే రూ.70 లక్షలతో రహదారులు అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మిగిలిన రహదారులను కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొపనాతి పల్లయ్య, పడవల సత్యనారాయణ, అల్లూరి రంగరాజు, ఎంపీటీసీ సభ్యులు లింగం ఏసుబాబు, తిరుమాని స్వామి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, లోకం నాని, నాయకులు ఆండ్రాజు చల్లారావు, కర్రి ఏసుబాబు, వేగి బాబి, రేవు రాంబాబు, కటికల సూర్యారావు, బిర్రి సీతారామరాజు, బర్రి సామోరు, రేవు నారాయణ మూర్తి, కడలి ఏసు, తన్నీడి గిరి, కడలి నాగార్జున, బొక్కా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల ముఖ మండపం ప్రారంభం



కాజ తూర్పుగ్రామంలో ఆలయ ముఖ మండప ప్రారంభ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కాకినాడ ఎంపీ వంగా గీత, గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

యలమంచిలి: ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఉండాలని కాకినాడ ఎంపీ వంగా గీత కోరారు. కాజ తూర్పు గ్రామంలో రూ.75 లక్షలతో పునర్నిర్మించిన ఉన్న శ్రీ నరేంద్రస్వామి, శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ముఖ మండపాలను వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)తో కలిసి ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక బంధువుల కోరిక మేరకు ఈ మండపం నిర్మాణానికి రూ.75 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కృషి, దేవదాయ ధర్మాదాయ శాఖ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ సహకారంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. దైవ ఆశీర్వాదంతో పాటు గ్రామ ప్రజల దీవెనలు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందించాలని గీత కోరారు. కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, రాష్ట్ర అర్బన్, రూరల్ ఫైనాన్స్ డైరెక్టర్ వనం కల్యాణి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమార దత్తాత్రేయవర్మ, ఎండోమెంట్స్ రీజనల్ జాయింట్ కమిషనర్, ద్వారకా తిరుమల దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర తినాథ్, ఆలయ ఈఓ ముచ్చర్ల శ్రీనివాసరావు, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, కాజ తూర్పు, కాజ పడమర సర్పంచ్‌లు పాలంకి శ్రీనివాసరావు, గుబ్బల వేణుగోపాలస్వామి, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు



భోగి మంట వద్ద విద్యార్థుల సందడి



సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు

పాలకొల్లు అర్బన్: మండలంలోని వడ్లవానిపాలెం భారతీయ విద్యా భవన్స్ స్కూల్ ఆవరణలో ఆదివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి సంబరాలను స్కూల్ వైస్ చైర్మన్ వేగేశ్న రంగరాజు ప్రారంభించారు. భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలకు సంక్రాంతి పండుగ ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగల ప్రాధాన్యతను చిన్నారులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని రంగరాజు అన్నారు. భోగిమంట, గొబ్బిళ్లు, భోగి పళ్లు, పల్లె చిత్రం, రచ్చబండ, ఆంధ్రా పిండివంటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ.మనోహర్, వైస్ ప్రిన్సిపాల్ ఎంవీ సూర్యన్, హెచ్ఎం భవాని తదితరులు పాల్గొన్నారు.



హరిదాసు, జంగం దేవర వేషాల్లో కళాకారులు

మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలి



మొగల్తూరు పీఎంపీల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నరేష్ రాయసం

మొగల్తూరు: కేంద్ర మాజీ మంత్రి యూవీ కృష్ణంరాజు జయంతిని పురస్కరించుకొని యూవీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 20న మొగల్తూరులో నిర్వహించే మెగా వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని భీమవరం ఇంపీరియల్ ఆసుపత్రి వైద్యులు నరేష్ రాయసం కోరారు. ఆదివారం మొగల్తూరులోని అభ్యాస్ కళాశాల ఆవరణలో నిర్వహించిన పీఎంల సమావేశంలో ఆయన మాట్లాడారు. యుకె ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెబల్ స్టార్ యూవీ కృష్ణంరాజు మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా షుగర్ వ్యాధి చికిత్సా శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ శిబిరంలో ఇంగ్లాండ్‌కు చెందిన వైద్య నిపుణులతో పాటు హైదరాబాద్, ఒంగోలు, విజయవాడ, భీమవరానికి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొంటున్నారన్నారు. ఈ శిబిరంలో షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు ఉచితంగా మందులు అందిస్తారన్నారు. మండలంలోని గ్రామీణ వైద్యులంతా వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించిన ఈ శిబిరాన్ని వినియోగించుకునేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల పీఎంపీల అధ్యక్షుడు ముక్తేశ్వరరావు, దాసరి బాబు, వర్మ ఆసుపత్రి పీఆర్ఓ డాక్టర్ రవిశంకర్ రెడ్డి, చింతపల్లి రవికుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవార్ల గ్రామోత్సవం

వీరవాసరం: పంజా వేమవరంలో వేంచేసి ఉన్న పద్దల అంకమ్మ, దేవగిరి సత్తెమ్మ అమ్మవార్ల గ్రామోత్సవం ఆదివారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మేళ తాళాలు, బాణసంచా కాల్పుల మధ్య అమ్మవార్ల ఊరేగింపు నిర్వహించారు. సాంస్కృతిక, సంప్రదాయ నృత్యం ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యుత్ దీపాలంకరణ, పుష్పాలంకరణలు ఆకట్టుకున్నాయి. అమ్మవార్ల ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన పందిరిలో గ్రామస్తులు, గ్రామ ఆడపడుచులు బూరెలు, గారెలు అరటి పండ్ల దండలను వేలాడదీసి అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పించారు. ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం భక్తులకు వాటిని ప్రసాదంగా పంపిణీ చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారని ఉత్సవ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

అపూర్వ కలయిక



మార్టేరు వేణుగోపాల ఉన్నత పాఠశాల 1983-84 బ్యాచ్ విద్యార్థులు

పెనుమంట్ర: మార్టేరు శ్రీవేణుగోపాల ఉన్నతపాఠశాల 1983–84 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం 40 వసంతాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి బ్యాచ్‌కు చెందిన 90 మంది విద్యార్థులు కలిసి ఆనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. కార్యక్రమంలో అప్పటి గురువులు సత్తి భాస్కరరెడ్డి, గోపాలకృష్ణ రామచంద్రారావు, చదువుల సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్‌రెడ్డి, సాయి, టీవీ ఆచార్యులు, ప్రసాద్, రామకృష్ణంరాజు తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో మేడపాటి శ్రీనివాసరెడ్డి, రావుల వెంకటేశ్వరరావు, కోనాల నాగమోహన్‌రెడ్డి, కోదండరామిరెడ్డి, ద్వారంపూడి వీర్రెడ్డి, రమేష్‌రెడ్డి, చర్ల జనార్దన్ పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

భీమవరం అర్బన్: మండలంలోని దిరుసుమర్రులో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించారు. అర్చకులు లతాల మల్లేశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో 50 మంది దంపతులతో కలశ, విఘ్నేశ్వర, పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి మహత్స్యం కథలను భక్తులకు వినిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, విజయ భాస్కరరావు, జక్కంశెట్టి శ్రీను, వేండ్ర పాటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బీఐఎస్ సభ్యుల నుంచి బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) నిర్వహించిన సైన్స్ అండ్ స్టాండర్డ్స్ పై మల్టీలెవెల్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని బీవీఆర్ మునిసిపల్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.ప్రభాకరశాస్త్రి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయురాలిని అభినందించారు. ప్రభాకరశాస్త్రి మాట్లాడుతూ భారతదేశ జాతీయ ప్రామాణిక సంస్థ పాఠశాల స్థాయి విద్యార్థుల్లో ప్రమాణాలపై అవగాహన పెంపొందించడం కోసం స్టాండర్డ్స్ క్లబ్స్ ఏర్పాటుచేసి అవగాహన కార్యక్రమాలు ఆర్థిక ప్రోత్సాహ బహుమతులు ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 5న విజయవాడలో హయత్ ప్లేస్‌లో నిర్వహించిన రీజియన్‌లెవెల్ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో తమ పాఠశాల నుంచి ఎస్.హేమవల్లి, ఎ.జాహ్నవి విద్యార్థులు ఇద్దరూ కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారన్నారు. అలాగే విద్యార్థినులకు తర్ఫీదునిచ్చిన ఉపాధ్యాయురాలు సీహెచ్ శిరీషకు ప్రశంసాపత్రం అందజేశారన్నారు.

స్కాలర్‌షిప్ టెస్ట్‌లతో ఎంతో ఉపయోగం



స్కాలర్‌షిప్ టెస్ట్‌కు హాజరైన విద్యార్థులు

పాలకొల్లు సెంట్రల్: ప్రతిభ ఉండి ప్రోత్సాహం లేక ఎంతోమంది విద్యార్థులు విద్యలో వెనుకబడిపోతున్నారని అలాంటి విద్యార్థులకు స్కాలర్‌షిప్ టెస్ట్‌లు ఎంతగానో దోహదపడతాయని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సిహెచ్ సత్యనారాయణమూర్తి (బాబ్జి) అన్నారు. ఆదివారం స్థానిక ఛాంబర్స్ జూనియర్ కళాశాలలో జరిగిన మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్‌కు 2260 మంది విద్యార్థులు పాల్గొనగా డాక్టర్ బాబ్జి ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. బాబ్జి మాట్లాడుతూ కళాశాల నుంచి ప్రోత్సాహక బహుమతులతో పాటు 11 మంది విద్యార్థులకు కళాశాల ఫీజులో రూ. 5 వేలు రాయితీ ఇవ్వడానికి కళాశాల యాజమాన్యం ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు, కలిదిండి రామరాజు, దేవరపు లక్ష్మీనారాయణ, జల్లూరి రామలింగేశ్వరరావు, యినకొండ రంగారావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట ఓల్గా తదితరులు పాల్గొన్నారు.

ముఖిదారమ్మకు బంగారు సూత్రాల సమర్పణ



బంగారు సూత్రాలను కమిటీ సభ్యులకు అందజేస్తున్న దాతలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అచ్చుగట్లపాలెం చిత్రా విచెరువు గట్టున కొలువై ఉన్న శ్రీ ముఖధారమ్మ అమ్మవారికి బంగారుసూత్రాలు సమర్పించారు. ఆదివారం దాతలు బల్లిపాడు రాజేష్‌బాబు, వీర వెంకట సత్య నాగమణి, జోషిత సాయి, జెనీశ్రీ కుటుంబ సభ్యులు సుమారు రూ. 40 వేలు విలువ చేసే 6.5 గ్రాముల బంగారంతో సూత్రాలు చేయించి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం దాతకు అమ్మవారి చిత్రపటాన్ని, రశీదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చెక్కా కృష్ణ, వెలిగట్ల గణేష్, బెల్లంకొండ నరసింహారావు, కొల్లంశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కేశవస్వామికి లక్ష చామంతుల పూజ



ప్రత్యేకాలంకరణలో కేశవస్వామి

యలమంచిలి: స్థానిక శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు వాడపల్లి గోపాలకృష్ణమాచార్యులు (గోపి) బ్రహ్మత్వంలో నిర్వహిస్తున్న ఈ పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. నిత్య పూజలో భాగంగా ఆదివారం సామూహిక లక్ష్మీ పూజ, కుంకుమ పూజ చేశారు. అనంతరం లక్ష చామంతులతో దేవేరులకు పూజ నిర్వహించారు. గత నెల 17న ప్రారంభమైన ధనుర్మాస పూజలు ఈ నెల 14న జరిగే గోదాదేవి కల్యాణంతో ముగుస్తాయని ఆలయ కమిటి చైర్మన్ కొరు రామ వెంకట సత్యనారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.సతీష్‌కుమార్ తెలిపారు.

ఓటమి భయంతోనే అసత్య ఆరోపణలు



విన్‌స్టన్‌బాబు

పోడూరు: మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఓటమి భయంతోనే మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు కుంచలపల్లి విన్‌స్టన్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆచంటలో జరిగిన టీడీపీ సభలో మాజీ మంత్రి పితాని భూపట్టాల పంపిణీలో దోపిడీకి పాల్పడ్డారని స్థానిక ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుపై అసత్య ఆరోపణలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆచంట నియోజకవర్గంలో గడిచిన నాలుగున్నరేళ్లలో ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేశారనీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లను అక్కున చేర్చుకుని పాలనలో అందరికీ సమన్యాయం చేస్తున్నారని స్పష్టం చేశారు. పక్కాఇళ్ల కట్టుకున్నవారికి తన సొంతసొమ్ము ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుదేనని వివరించారు. నైతిక విలువలు లేని పితానికి ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును విమర్శించే స్థాయి లేదని మండిపడ్డారు.

రాములోరికి వెండి కిరీటం సమర్పణ

ఆకివీడు: స్థానిక సంతపేటలోని కోదండ రామాలయంలో రాములోరికి, సీత, లక్ష్మణ, ఆంజనేయస్వామి వార్లకు వెండి కిరీటాన్ని ఆదివారం అలంకరించారు. స్థానికులు మంగిన కృష్ణ కుమారులు వీర వెంకటరావు వాణీ విజయ దంపతులు, సీతారామ ప్రభు ఆదిలక్ష్మీ దంపతులు రూ. లక్ష విలువైన నాలుగు వెండి కిరీటాలను ఆలయ చైర్మన్ కోమటి రాంబాబుకు అందజేశారు. తొలత మేళ తాళాలతో వెండి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి స్వామి వార్లకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో దాతలు, స్థానికులు డీవీ.రమణ మూర్తి, సన్నిధి వెంకన్నబాబు, వాడపల్లి మోహన్ పాల్గొన్నారు.

ప్రకటన

[illegible] ఆచంట సబ్ రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 3209 / 2023, [illegible] 387/5 లో 72 [illegible]

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L.
అడ్వకేటు, పాలకొల్లు, సెల్ నెం.94904 33732

ప్రకటన

మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో OSNo:252/2022

బిట్వీన్:
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
పాలకొల్లు బ్రాంచి రి॥బై॥ఇట్సి బ్రాంచి మేనేజరు
– వాది

మరియు

1. శ్రీమతి తలారి కీర్తన D/o ప్రభాకరరావు
2. శ్రీ తలారి ప్రభాకరరావు S/o సుందరరావు
డోర్.నెం.1–210,చిట్టవరం –534275.
3. వాసిపల్లి నాగమణి C/o కుటుంబరావు
డోర్.నెం.1–1, లాకుపేట, నర్సాపురం.
– ప్రతివాదు

పై నంబరు దావాలో మీకు ఎన్ని పర్యాయములు సమన్లు జారీ చేసినప్పటికీ మీరు ఉద్దేశపూర్వకంగా, అందుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారు ఈ పేపరు ద్వారా మీకు సమన్లు జారీ చేసియున్నారు. సదరు దావా ది.31.01.2024 సం॥ తేదీన వాయిదా అయివున్నది. కావున మీరు వ్యక్తి గతంగా గాని, లేదా మీ పరోక్షమున ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీకు వ్యతిరేకముగా ముందు గ్రంథము జరిపెదరని యిందు మూలముగా తెలియచేయడమైనది. (By Order)

తేది:04.01.2024

పి.డి.యస్.వి.బాలాజీ B.Com., B.L.
అడ్వకేటు, పాలకొల్లు, సెల్ నెం.94904 33732

ఇండియన్ బ్యాంక్

బంగారు నగల వేలము ప్రకటన

[illegible]

క్ర.సం	ఖాతా నెంబరు	ఋణగ్రహీత పేరు చిరునామా	బంగారం బరువు గ్రా॥
1	7183128130	[illegible]	81.00 / 65.00

పోడూరు: తే॥.07.01.2024 — బ్రాంచ్ మేనేజర్